ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 03 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06

## సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.21 లక్షల 988



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** నీరుకుల్లా వేగురువల్లి సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం మొత్తం 21 లక్షల 988 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకర్ తెలిపారు. హుండీఆదాయం 12 లక్షల 7 వేల686, టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం మూడు లక్షల పదివేల 870, వేలం ద్వారా వచ్చిన ఆదాయం ఐదు లక్షల 88వేల 332, ఇతరముల ద్వారా వచ్చినవి2100, మొత్తం ఆదాయం 21 లక్షల988 కాగా, ఒక్క గ్రామ్ 700 మిశ్రమ బంగారం తో పాటు 375 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో ముద్ద సాని శంకర్, చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు.

# సమన్వయంతో జాతర వేడుకలు విజయవంతం


### మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జాతర కమిటీ చైర్ పర్సన్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్‌లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు అల్పాహారం చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని, వేములవాడ ఏరియా హాస్పిటల్, సిరిసిల్ల జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. వచ్చిన భక్తులు దర్శనం, క్షేమంగా వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జాతరకు సంబందించిన పనులన్నీ రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు :** ఎస్పీ మహేష్ బీ గితే మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బీ గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ భద్రత చర్యలు పర్యవేక్షిస్తామని వివరించారు. తిప్పాపూర్ బస్సు స్టాండ్, ఇతర బస్సు స్టాండ్, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర, స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పాలనపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామాలకు ప్ర భుత్వం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిందని, వీటిని వినియోగించుకుంటూ గ్రామాలలో పారిశుధ్యం పనులు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో రోడ్ల పై ఎట్టి పరిస్థితుల్లో చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి గ్రామం ఎంట్రన్స్‌లో చెత్త కనిపిస్తుందని, ఈ పరిస్థితిలో వెంటనే మార్పు రావాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల ను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ చెత్త సేకరణ జరగాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బయట ఎక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, సేగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ రోడ్ల పై నీరు నిల్వ ఉండడానికి వీలు లేదని, రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, డి.ఎల్.పి.ఓ. దేవకీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముజ్గి మల్లన్న జాతర

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలో సోమవారం నిర్వహించిన రథోత్సవం,ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల్,మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వేర్వేరుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.రథయాత్రను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జాతరకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **మల్లన్న సేవలో మాజీ మంత్రి అల్లోల:** మల్లన్న సేవలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,జాతరకు హాజరై మల్లన్న స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ.. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మల్లన్న జాతర ఈ ప్రాంత ప్రజల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

**భారీ బందోబస్తు ప్రజా ప్రతినిధుల సందడి..**
జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కృష్ణ,ఎస్ఐ లింబాద్రి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పొలస మల్లేష్,మాజీ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ రమణరెడ్డి,మాజీ ఆత్మ చైర్మన్ గంగారెడ్డి,శ్రీనివాస్ పీఏ,పాకాల రామచందర్,దేవ వినయ్,రవి కిరణ్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిఎం కప్ మండలస్థాయి పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు కొనసాగనున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలను ఎంపిడిఓ ఆర్.వేణుగోపాల్‌రావు, సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ కె.లింగయ్యలు ప్రారంభించారు. రుక్మాపూర్, కాట్నపల్లి, ఆర్నకొండ, రాగంపేట, భూపాలపట్నం క్లస్టర్‌తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ నుంచి 120 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ గ్రామం నుంచి గ్లోబల్ వరకు క్రీడాకారులు వెళ్లాలని ఉద్దేశ్యంతోనే సీఎం కప్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు గ్రామాల్లోనే ఉన్నారని, వారిని వెలికి తీయాలని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ లింగయ్య కోరారు. క్లస్టర్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రాజ్‌కుమార్, స్నేహలత, సుమన్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం కైవసానికి ప్రతి కార్యకర్త కృషి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాణి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావే సమావేశానికి ముఖ్య అతిథిగా రానీ రుద్రమదేవి హాజరుకాగా జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాణి రుద్రమదేవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ, తామే అభివృద్ధి చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాలలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇస్తున్నవేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కౌన్సిలర్ అభ్యర్థి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులపై ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని తద్వారా గెలుపు సునాయాసం అవుతుందన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు పోటాపోటీ నెలకొందని అధిష్ఠానం ఎవరికైతే బీఫామ్ ఇస్తుందో వారు పోటీలో నిలబడాలని, అవకాశం రానివారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను పిలిపిస్తామని బహిరంగ సభ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు భారతీయ జనతా పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు శ్రీనివాస్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్ మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు మీసా అర్జున్ రావు జిల్లా ఇన్చార్జి రాజ మొగిలి గౌడ్, నిర్మల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌టిలు కాకున్నా, ఎస్‌టి రిజర్వేషన్లు నామినేషన్లు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు ఎస్టి జనరల్ కావడంతో గతంలో ఎస్సీ రిజర్వేషన్లు లబ్ది పొందిన చింతల రాజు, తురాయి రూప, అనే వ్యక్తులు, ఎస్టి సర్టిఫికెట్ తీసుకొని నామినేషన్ దాఖలు చేశారని వారు ఎస్టీలు కాదని ఆరోపిస్తూ, ఎరుకల హక్కుల పోరాట సమితి సుల్తానాబాద్ మండల నాయకులు జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే వీరి నామినేషన్లు రద్దు పరచాలని ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు బిజిలి సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సంపత్, బిజిలి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి జయశంకర్, బసంత్ నగర్ ప్రెసిడెంట్ సార్ల ప్రసాద్, డిమాండ్ చేశారు.

## సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ క్రీడలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, ఖో ఖో లో సిరిసేడు జట్టు మొదటి విజేతగా, ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో, కబడ్డీలో ఇల్లందకుంట మొదటి స్థానం, మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్,తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, సిరిసేడు సర్పంచ్ రేసుకుంట్ల శ్యామలకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్‌సిజిఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.

## జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలు వెల్లడి



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ జనవరి నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.79 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.21 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 114 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 16.26 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 34 శాతం సాధించిందని, అదేవిధంగా 6.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి 1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.30 లక్షల టన్నులు అనగా 41 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.49 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## 5న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్‌లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్య హక్కు చట్టం అమలు కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జాతీయ విద్యా విధానం 2020 ని విరమించుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల పనులు అప్పగించకూడదని, కాంట్రాక్టు ఉపాధ్యాయ, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారికి కనీస వేతనస్కేలు అమలు చేయాలని, ఎనిమిదవ సెంట్రల్ పే కమిషన్ ను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ సంఘాలన్నీ ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంటు మార్చ్ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో నిర్వహించ తలపెట్టినందున వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది ఉపాధ్యాయులు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని నరహరి, రాంమోహన్‌లు కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, మాత శిశు ,పోషకాహారం ప్రోగ్రాం అధికారి సనా జవేరియా, డిపివో స్వామిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను, ప్రసూతి వార్డులను, లాబరేటరీ, మందుల గది తదితర వాటిని పరిశీలించి రికార్డులను, రిజిస్టర్స్, రిపోర్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీస్త్రీలతో మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు కావాలని, అదే విధంగా సాధారణ కాన్పుల ప్రాధాన్యత గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అనూష, శ్రీకీర్తన, సిహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్‌లు జి.శ్రీదేవి, జాకీర్ హుస్సేన్, స్టాఫ్‌నర్స్‌లు పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నందున గంగాధర మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.2500 ఇంతవరకు ఒక్కరికీ ఇవ్వలేదు: అంజలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు అభ్యర్థిగా తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా తిరిగి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి అంజలి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 15వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు విద్య వైద్యం పారిశుద్ధ్యం వీధి దీపాలతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని, అభివృద్ధి లక్ష్యంగా 15వ వార్డులో పోటీ చేస్తున్నామని, 15వ వార్డు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే 15వ అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో ఇంటికి మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇంతవరకు ఒక్కరికి ఇవ్వలేదని, కళ్యాణలక్ష్మి కి తులంబంగారం ఇస్తానని ఏ ఒక్కరికి ఇవ్వలేదని, స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు కావాలంటే ప్రశ్నించే గొంతుకగా ఉన్నటువంటి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నైనా తనకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జిఎం

**ప్రజాపక్షం/రామగిరి:** బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావుసోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో లాంగ్ వాల్ ప్యానల్ సాల్వేజింగ్ పనులు కొనసాగుతున్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## బదిలీపై వెళున్న తోటి ఉద్యోగికి సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం అర్జీ త్రీ పరిధి లో సింగరేణి సెక్యూరిటీ విభాగంలో సెక్యూరిటీ గార్డ్ గా గుర్ర .బాపుజి 14 సంవత్సరాలు పనిచేసి శ్రీరాంపూర్ కు బదిలీపై వెళ్లిన సందర్భంగా 2012వ బ్యాచ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తోటి సిబ్బంది శాలువా మేమేంటోతో ఘనంగా సన్మానించారు. కొంతకాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం గర్వంగా ఉంది అని ఇప్పుడు వెళ్లే చోట కూడా ఇంతకన్నా రెట్టింపు పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి జమదార్ మల్లేశం, రాజయ్య, పొన్నం సదయ్య, రామయ్య, శ్రీనివాస్, రవి,శ్రీకాంత్, సదానందం, సురేష్, రాజయ్య, రాజు,పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా బాధ్యతల స్వీకరణ



డాక్టర్ ఎల్. వనజ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా డాక్టర్ ఎల్. వనజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్‌గా జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్‌ఒకు బదిలీపై వెళ్లారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 20 వార్షికోత్సవ సంబరాలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20 వ వార్షికోత్సవ సంబరాలను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఉపాధి హామి పని దగ్గర ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీల సమక్షంలో ఉపసర్పంచ్ తెడ్డు రాజారెడ్డి కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, హెల్త్ ఆఫీసర్ రూపేష్, పంచాయతీ సిబ్బంది రతన్, గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ బాషా, ఉపాధిహామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/సారంగాపూర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సియం కప్ మండల స్థాయి ఆటల పోటీలలో సోమవారం సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సలీం, ఎంఇఒ కిషోర్, ఎమ్మార్వో వాహిదోద్దిన్, ఎస్సై గీత, గ్రామ సర్పంచ్ శ్రీమతి చేకూట అరుణ శేఖర్, రవీందర్, వేణు, ఉపాధ్యాయులు సతీష్, ప్రియదర్శిని, సునీత, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యలో చూపించే దినదిన అభివృద్ధి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** విద్యార్థులు విద్యలో చూపించే దినదిన అభివృద్ధి వారు ఎంచుకున్న లక్ష్యాలకు చేర్చడానికి దోహదపడుతోందని వ్యక్తిత్వ వికాసా నిపుణులు కెప్టెన్ డాక్టర్ లయన్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు,జీవితంలో మంచి ఆలోచన విధానాన్ని గొప్ప లక్ష సాధన దిశలో ఎలా వెళ్లాలి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను ఎలా కొనసాగించాలి అనేక విషయాలపై సోమవారం లయన్స్ క్లబ్ గొల్లపల్లి లీడ్" ఇండియా ఫౌండేషన్" సంయుక్తంగా నిర్వహించిన ఆప్ బదో దేశ్ కో బడావో వ్యక్తిత్వ వికాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మోటివేటివ్ స్పీకర్ కెప్టెన్ లయన్ బుర్ర మధుసూదన్ రెడ్డి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించారు. విద్యార్థులు చెడు అలవాట్లను త్వరగా గ్రహిస్తారని వాటికి దూరంగా ఉండి వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరడానికి ప్రతి నిత్యం కష్టపడాలన్నారు. ఇప్పుడు టెన్త్ చదువుతున్న మీరు మరో ఆరు సంవత్సరాలలో మీరు పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉండి అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ చదువులకు 10వ తరగతి ఒక మెట్టు మాత్రమే అని పదవ తరగతి మార్కులతో సాధించేది ఏమీ లేదని విద్యార్థులు పాఠాలను బట్టి పట్టకుండా ప్రాక్టీస్ ద్వారా విద్యను అభ్యసించాలన్నారు. రాష్ట్రస్థాయి శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస్ ఏపీజే అబ్దుల్ కలాం వారి ఆశయాలకు అనుసరించడానికి నేటి విద్యార్థులే నిజమైన వారసులుగా భారతదేశం గొప్ప దేశంగా మారుతుందని జీవన నైపుణ్యాలు మానవత విలువలు మానసిక అభివృద్ధి గ్లోబల్ స్కిల్స్ అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాస్, జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ అంజనా రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి రవి, గొల్లపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సాయిని నరహరి,సభ్యుడు సత్యనారాయణ, మల్లారెడ్డి ,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.టి.సి ప్రయాణాన్ని అసాధ్యాన్ని సుసాధ్యం చేయండి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం అనంతారం, గుట్రాజ్‌పల్లె, గొల్లపల్లి మండలం గంగాపూర్ నాలుగు గ్రామల ప్రజలు పనుల నిమిత్తం, విద్యార్థులు కళాశాలకు జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్ళేడానికి బస్సు సౌకర్యం లేక గత ఐదు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గుట్రాజ్ పల్లె సర్పంచ్ రాధ మల్లేశం, అనంతారం గ్రామ సర్పంచ్ రవీనా మహేష్ తెలిపారు. బస్సు సౌకర్యం నిమిత్తం జగిత్యాల డిపో మేనేజర్ కల్పనను కలిసి వినతి పత్రం అందజేస్తూ అనంతారం, గుట్రాజ్ పల్లె, గొల్లపల్లి మండలం గంగాపూర్ గ్రామలకు ఆర్.టి.సి బస్సు సర్వీసును ప్రారంభిస్తే అనంతారం, గుట్రాజ్ పల్లె, గొల్లపల్లి మండలం గంగాపూర్, ఇస్రాజ్ పల్లె గ్రామాల నుంచి శెకల్ల వరకు బస్సు సర్వీసును ప్రారంభిస్తే ఐదు గ్రామాలకు చెందిన మహిళలు, స్కూల్ పిల్లలకు, కళాశాలకు వెళ్ళే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తే వాళ్లందరికీ సౌకర్యవంతంగా ఉంటుంది.కావున మా యందు దయ తలచి మా నాలుగు గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్.టి.సి బస్సును ఈ రూటులో నడుపగలరని జగిత్యాల డిపో మేనేజర్ ను వినతి పత్రం అందజేయగా జగిత్యాల డిపో మేనేజర్ కల్పన సానుకూలంగా స్పందించి ఆ రూట్లో బస్సు సర్వీసును పరిశీలించి వీలైనంత త్వరగా బస్సు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని గుట్రాజ్ పల్లె సర్పంచ్ రాధ మల్లేశం, అనంతారం గ్రామ సర్పంచ్ రవీనా మహేష్ తెలిపారు.



## మున్సిపాలిటీ టికెట్ల రగడా క్షణ క్షణానికి తీవ్ర స్థాయికి చేరువ

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల మున్సిపాలిటీ టికెట్ల రగడా క్షణ క్షణానికి తీవ్ర స్థాయికి చేరుతుందని తెలుస్తుంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి మధ్య సంధి ఎటు తెలకపోవడంతో జగిత్యాల మున్సిపల్ ఎన్నికలలో టికెట్ల సందిగ్ధత ఎటు తేలడం లేదు. ఆ వార్డు బి ఫామ్ ఏ వర్గం వారికి వస్తుందో అసలు బి ఫామ్ లు ఎవరు ఇస్తారో కూడా తెలియని ఆలోమయంలో జగిత్యాల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గానికి చెందిన కార్యకర్త బొల్లి శేఖర్ 16వ వార్డు టికెట్ ఆశించగా ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి చెందిన మరోవ్యక్తికే టికెట్ ఖాయం చేస్తున్నారన్న ప్రచారం జరగడంతో బొల్లి శేఖర్ ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకులోనై జీవన్ రెడ్డి నివాసం వద్దనే డీజిల్ ఒంటిమీద పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తో అక్కడే ఉన్న జీవన్ రెడ్డి వర్గం నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడంతో బొల్లి శేఖర్ తృటిలో ప్రాణప్రాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన జగిత్యాల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలను తీవ్ర అదోలనకు గురి చేసింది. ఈ విషయంపై బొల్లి శేఖర్ మాట్లాడుతూ జీవన్ రెడ్డిని కలిసి టికెట్ పై జరుగుతున్న ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశానని, ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని బొల్లి శేఖర్ తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి.రాజగౌడ్



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** రిజిస్ట్రేషన్ అథారిటీ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 యొక్క జగిత్యాల జిల్లా స్థాయి సమావేశంను సోమవారం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఛాంబర్ లో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాప్ ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని, చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని ప్రైవేటు దవాఖానాలు పాటించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజగౌడ్ తెలిపారు. జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ... జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ కు డివిజన్ల వారిగా కొన్ని హాస్పిటల్స్ కేటాయించి ఎల్లప్పుడూ వారిని తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి స్పెషల్ బ్రాంచ్ వెంకటరమణ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనక సోమేశ్వర సన్నిధిలో భక్తుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కనకసోమేశ్వర కొండపై ఉన్న స్వామివారి సన్నిధిలో సోమవారం భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు నిర్వహించారు.ఎత్తయిన కొండపైకి వేకువజామునుండే శివ దీక్ష పరులు భక్తులు కాలినడకన చేరుకొని పవిత్ర కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కొండ కింద స్వామివారిని దర్శించుకున్న భక్తులకు గ్రామానికి చెందిన ఇస్లావత్ రమేష్ ప్రియా దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తుకారాం, వార్డు సభ్యుడు రమేష్, శివ దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## సారూ ఈ సమస్య ఎవరికి కంటపడడం లేదా...?

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలం తిప్పనపేట్ గ్రామంలో నేషనల్ హైవ్ పై దాదాపుగా రెండు సంవత్సరాల క్రితం వర్షానికి నీరు రోడ్డుపై చేరడంతో రోడ్డుకు పెద్ద ఎత్తున రంధ్రం పడడంతో వాహనదారులకు ప్రమాదం బారిన పడకుండా బరికెడ్డు అడ్డుగా పెట్టీ సమస్యను అలాగే వదిలేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ సమస్యను పరిస్కరించేవారు లేక ఈ హైవ్ రోడ్డుపై రోజుకు వేళల్లో వాహనాల రాకపోకలు జరుగుతాయని జగిత్యాల వైపు వచ్చే వాహనదారులకు బరికెడ్డు గమనించకుంటే పెద్ద ప్రమాదం పొంచి ఉంటుందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి బరికెడ్డును తొలగించాలని కోరుతున్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల నూతన తహసీల్దారుగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, ఉప సర్పంచ్ సోమ నాగర్జున్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్,నాయకులు అంతడుపుల నరసయ్య, డప్పుల నరసయ్య, నాసం తిరుపతి, మిల్క నవీన్ రెడ్డి, కొంపల్లి రాకేష్, నత్తి రాము,తదితరులు ఉన్నారు.

## మల్లన్న సన్నిధిలో రథోత్సవం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.సాయంత్రం వేళ స్వామివారి ఉత్సవ మూర్తులను రథం పైకి చేర్చి కొండచుట్టు రథోత్సవం చేపట్టగా భక్తులు దర్శించుకుని పుణ్యతీతులయ్యారు. ఈ మాజీ జెడ్పిటిసి దేవ ముత్తమ్మ మల్లయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు భక్తులు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం చార్టెర్డ్ అకౌంటెంట్లు

ప్రజాపక్షం/కరీంనగర్: దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణ, చట్టబద్ధతను నిలబెట్టే కీలక వృత్తి చార్టెర్డ్ అకౌంటెంట్ వృత్తి అని, పన్నుల నిర్వహణ, ఆడిట్ వ్యవస్థ, కార్పొరేట్ గవర్నెన్స్, బ్యాంకింగ్, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల్లో సిఏలు దేశ అభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్నట్లు కరీంనగర్ బ్రాంచ్ చైర్మన్ రామిడి సంతోష్, కార్యదర్శి బెక్కంటి అజయ్ తెలిపారు. కరీంనగర్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాటలాడుతూ సిఏ వృత్తిని నియంత్రిస్తూ, నాణ్యమైన వృత్తిపరులను దేశానికి అందిస్తున్న సంస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ) అని, మారుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సిఏల పాత్ర మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో, నిరంతర శిక్షణ మరియు ఆధునిక మౌలిక సదుపాయాల అవసరం పెరుగుతోందన్నారు. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఐసిఏఐ, హెడ్ ఆఫీస్, న్యూ ఢిల్లీ వారు కరీంనగర్ బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. నూతన భవనంలో ద్వారా సెమినార్ హాల్స్, ట్రైనింగ్, కాన్ఫరెన్స్ రూమ్స్, సిఏ విద్యార్థుల కోసం లైబ్రరీ, డిజిటల్




లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. నూతన భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం ఫిబ్రవరి 4న (బుధవారం) కరీంనగర్ లోని పవర్ హౌస్ కాలనీ హౌసింగ్ బోర్డ్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపైశాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.

## తంగళ్ళపల్లి బ్రిడ్జి ఎస్ఎస్ టి చెక్ పోస్ట్‌లో రూ.లక్ష 30వేలు పట్టివేత

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : తంగళ్ళపల్లి బ్రిడ్జ్ వద్ద గల ఎస్ఎస్ టి చెక్ పోస్ట్ లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ కొనసాగుతున్నందున వాహనాల తనిఖీలో భాగంగా సోమవారం ఉదయం కర్ణాటక రాష్ట్రానికి చెందిన మోహిత్ కుమార్ కెఏ40 ఎన్ 4315 నంబర్ గల కార్ ను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదమైన లెక్కలు లేని 1,30,000 రూపాయలు పట్టుబడ్డట్లు ఇతను జగిత్యాల జిల్లా పోరండ్ల గ్రామానికి వెళుతున్నట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ వివరాలు తెలిపారు. ఆ నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు చట్టపరమైన విధానాల ప్రకారం, ఎస్ఎస్టి బృందం ఇన్ చార్జ్ శ్రీకాంత్ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు, ఆ నగదు యొక్క మూలం, ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ దర్యాప్తు కొనసాగుతుందని కృష్ణ తెలిపారు.

## సిఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీలను తహసీల్దారు తూము రవీందర్ పటేల్ సోమవారం ప్రారంభించారు. మొదటి రోజున కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను క్రీడాకారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తహసీల్దారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.తిరుపతి, ఎంఈవో ఏకాంబరం, టిటిఏస్ అంతర్గాం సర్పంచి అంబోతు రవి కుమార్ నాయక్, శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకే కమలం పెద్దపీట

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. మొత్తం 66 మంది అభ్యర్థుల జాబితాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు కొద్దిసేపటి క్రితం మీడియాకు విడుదల చేశారు. అభ్యర్థుల జాబితాను విశ్లేషిస్తే 80 శాతం మంది కార్యకర్తలకే టిక్కెట్లు దక్కాయి. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని తేలిపోయింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే ఈ సారి పెద్ద పీట వేయడం గమనార్హం. గెలిచే అవకాశం లేని డివిజన్లలో మాత్రమే ఇతర పార్టీల నుండి వచ్చిన మాజీ కార్పొరేటర్లకు, ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకులకు టిక్కెట్లను కేటాయించారు. టిక్కెట్ల కేటాయింపులో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్కడా జోక్యం చేసుకోలేదు. జిల్లా మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, కోమల ఆంజనేయులు, ఓదేలు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని నియమించారు. అదే సమయంలో ఎవరికి టిక్కెట్లు కేటాయించాలనే అంశంపై డివిజన్ల వారీగా సర్వేలు నిర్వహించారు.

వివిధ సర్వే ఏజన్సీల ద్వారా వచ్చిన నివేదికలతోపాటు కార్యకర్తల పనితీరును పరిగణలోకి తీసుకుని గత వారం రోజుల నుండి డివిజన్ల వారీగా వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసిన త్రిసభ్య కమిటీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపింది. ఆ జాబితాను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఈరోజు ఆ జాబితాను అధికారికంగా విడుదల చేశారు.

## సోషల్‌ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పరీక్ష




ప్రజాపక్షం/కొత్తపల్లి: జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీలు కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజీలో నిర్వహించారు. రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షుల సూచనల మేరకు పాఠశాల మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లాలోని 16 మండలాల నుంచి జడ్పీహెచ్ఎస్ విభాగం మోడల్ స్కూల్ కెజిబివిల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శాన్వి విద్యాసంస్థల చైర్మన్ మునీందర్ సహకరించారు. అందులో జడ్పీహెచ్ఎస్ విభాగం నుంచి ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లికి చెందిన కతీజా బేగం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ చామనపల్లికి చెందిన ఎస్.చందు, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ చెల్పూర్‌కు చెందిన పి.విశ్వేశ్ ఎంపికయ్యారు. మోడల్, కెజిబివి విభాగం నుంచి ప్రథమ బహుమతి టిజిఎంఎస్ ఎలగందల్‌కు చెందిన కె.సాత్విక్, ద్వితీయ బహుమతి టిజిఎంఎస్ పోచంపల్లికి చెందిన బి.అలేఖ్య, తృతీయ బహుమతి టిజిఎంఎస్ రుక్మాపూర్‌కు చెందిన ఎ.గౌతమి ఎంపికయ్యారు. డిసిఈబి సెక్రటరీ భగవంతయ్య ప్రశ్నపత్రాన్ని విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి హాజరై ప్రతి విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బి.తిరుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కుమారస్వామి, కోశాధికారి పుల్లూరి రవీందర్, ఉపాధ్యక్షులు ముంతాజ్ ఫాతిమా, రాష్ట్ర బాధ్యులు అవధూత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కిరణ్, సంపత్, ముల్కల కుమార్, శివకుమార్, సంపత్ తదితరులున్నారు.

## ప్రత్యేక పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 7 వరకు జిల్లాలోని 54 గ్రామాలు జరిగే ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పెద్దపల్లి పరిశీల ప్రాంతపుషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జాతీయ సేవా పథకం లో భాగంగా నిపుణులైన పశు వైద్యులచే ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 7 వరకు పెద్దపల్లి జిల్లాలో ఎంపిక చేయబడిన 54 గ్రామాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పశువైద్య శిబిరాలు ప్రారంభమవుతాయని పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి పశువులకు అవసరమైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలి



పారు. పశు వైద్య శిబిరంలో జబ్బు పడిన పశువుల చికిత్స, పశువులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూలు నిర్ధారణ పరీక్షలు, ఎదుకు రాని పశువుల చికిత్స, వివిధ రకాల శస్త్ర చికిత్సలు, ఏలిక పాముల నివారణ (దూడలకు) , వ్యాధి నిరోధక టీకాలు, పశు పోషణ,సంరక్షణ పై అవగాహన, పశుగ్రాసాల పై సమాచారం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 7 రోజుల పాటు ప్రత్యేక పశువైద్య శిబిరాలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేశామని, గ్రామాలకు నేరుగా వచ్చి వీరు సేవలు అందిస్తారని, పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాపక్షం/కొత్తపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తాచాటాలని వన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మర్రి మహేష్ అన్నారు. కరీంనగర్ లయోలా కళాశాల ప్రాంగణంలో ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు, కంప్యూటర్, బ్యూటీషన్ శిక్షణ పొందిన యువతులకు మహిళలకు 116 మందికి సర్టిఫికెట్, 68 కుట్టు మిషన్లు, 6 బ్యూటీషియన్ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా డా.మహేష్ మాట్లాడుతూ మహిళల శక్తి చాలా గొప్పదని, మహిళలలో సహనం ఎక్కువగా ఉంటుందని, సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో మహిళలు సత్తాచాటాలన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫాదర్ దేవరాజ్, డాక్టర్ సాత్విక, ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ జిసా సిస్టర్ ప్రీత, సిస్టర్ దీప్తి, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్, మౌనిక, సరిత, జమున, విజయ తదితరులున్నారు.

## 18వ డివిజన్‌లో బిజెపి ప్రచారం

ప్రజాపక్షం/కొత్తపల్లి: కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని కొత్తపల్లిలోగల 18వ డివిజన్‌లో బిజెపి అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ప్రచారం ప్రారంభించగా కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికి మద్దతు పలికారు. నాయకులు ఎర్రోళ్ల ప్రశాంత్, కారం రవి, ప్రసాద్, జంగపల్లి మల్లేశం, గోనె మల్లయ్య, కొమ్ము మహేష్, గుడిపాక శ్రీనివాస్, గుడిపాక మధు, గోనె నరేష్, జంగపల్లి, జనార్ధన్, గుడిపాక క్రాంతి, కవ్వంపెల్లి భాస్కర్, బిజెపి బూత్ అధ్యక్షుడు కొప్పుల హరిప్రసాద్, కోటగిరి శ్రీనివాస్‌రెడ్డి, గోపు మునీందర్‌రెడ్డి, వారెల్లి సమ్మిరెడ్డి, వేములవాడ రవి, బిజెపి సీనియర్ నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణం

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో శ్రీలంబులాద్రి లక్ష్మీ నృసింహస్వామి కల్యాణోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచి గాదె స్రవంతి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకెనపల్లితోపాటు సమీప గ్రామాల ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి నివాళులు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు తన ప్రాణాలను లెక్కచేయకుండా ఓ హెకానిస్టేబుల్ (సౌమ్య) ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి మృత్యుఒడికి చేరుకుంది. నిజామాబాద్‌లో జనవరి 23న గంజాయి రవాణా దారులు వాహనంతో ఢీకొట్టి తొక్కించేసిన ఘటనలో తీవ్రగాయాల పాలై ఎక్సైజ్‌కానిస్టేబుల్ మృత్యువుతో పోరాడి ఓడిందని చివరికి హైదరాబాద్‌లోని నిమ్స్ అసుపత్రిలో తుదిశ్వాస విడిచారని ఎల్లారెడ్డిపేట వలయాధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి అన్నారు. సోమవారం ఎక్సైజ్ అండ్ ప్రొబేషనరీ కార్యాలయంలో కానిస్టేబుల్ సౌమ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సంతోష్ కుమార్, రాజేందర్, రాజు, దివ్య, కిషోర్‌వర్మ ఉన్నారు.

## గెలుపు దిశగా సాయికిరణ్ ప్రచారం

ప్రజాపక్షం/సుల్తానాబాద్: గెలుపే లక్ష్యంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు అభ్యర్థి బాకం సాయికిరణ్ గెలుపే లక్ష్యంగా తన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఆరో వార్డులో దాదాపు 200 మంది మహిళలతో గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను సాయికిరణ్ అభ్యర్థించారు. అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ఒక యువకుడిగా మీ ముందుకు వస్తున్నానని తనని భారీ మెజార్టీతో గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆశీస్సులతో ఆరో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేయి గుర్తుపై ఓటు వేసి సాయికిరణ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రసవత్తరంగా మారుతున్న కార్పొరేషన్ ఎన్నికల పర్వం

ఇంకా అందని బి ఫామ్‌లతో
హైటెన్షన్‌లో అభ్యర్థులు
ఎటూ తేల్చని బిజెపి ఒక్క వార్డులో
ఇద్దరేసి ప్రచారం
కాంగ్రెస్ నుండి భారీగా
భారాసాలోకి వలసలు




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మున్సిపాలిటీ నుండి ఈ సారి కార్పొరేషన్‌గా మారిన మంచిర్యాల కార్పొరేషన్‌లో ఈనెల 11న జరిగే ఎన్నికలు అత్యంత రసవత్తరంగా మారుతున్నాయి. మంచిర్యాల మున్సిపాలిటీతో పాటు నస్పూర్ మున్సిపాలిటీ, హాజీపూర్ మండలంలోని కొన్ని గ్రామాలు కలిపి కార్పొరేషన్‌గా ఏర్పడి 60 డివిజన్‌లకు ఎన్నికలకు నామినేషన్ల పర్వం, పరిశీలన పర్వం పూర్తయ్యాయి. అన్ని డివిజన్‌లలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీల ఆశావాహులు నామినేషన్లు వేసినప్పటికి ఇంకా ఆయా పార్టీల అధిష్టానం నుండి ఇంకా బిఫాంలు అభ్యర్థులు అందకపోవడంతో హైటెన్షన్‌లో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు మాత్రం 60 మంది డివిజన్ అభ్యర్థులను ముందుగానే ప్రకటించినప్పటికి బిఫాంలు మంగళవారం అందజేయనున్నట్లు తెలుస్తోంది. కానీ బిజెపి మాత్రం ఇంకా తమ పార్టీ అభ్యర్థులను కేవలం పది మంది వరకు మాత్రమే ప్రకటించినప్పటికి మిగితా డివిజన్‌ల అభ్యర్థుల పేర్లు ఖరారు చేయక పోవడంతో ఆ పార్టీ నుండి ఇప్పటికే తమకే బిఫాం వస్తుందని ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు తర్జన భర్జనలో పడ్డారు. ఈ పార్టీ నుండి దాదాపు సగం వార్డులలో బిజెపి పార్టీ నుండి తమకే సీటు వస్తుందని ఇద్దరేసి అభ్యర్థులు తమ ప్రచారాన్ని సైతం నిర్వహించుకుంటు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తమ వార్డు నుండి ఇద్దరేసి బిజెపి కండువా కప్పుకుని అభ్యర్థులు ప్రచారం చేస్తుండటంతో ఎవరికి ఓటు వేయాలి? అసలు మీ పార్టీ అభ్యర్థులు ఎవరనేది ముందు నిర్ణయించుకుని రండి? అని ఓటర్లతో పాటు బిజెపి ద్వితీయ శ్రేణి నాయకులు, డివిజన్‌లలో ని బిజెపి పార్టీ మద్దతు దారులు ప్రచారంకోసం వెళ్ళాలని నాయకులు ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి అంతా నియోజకవర్గ అగ్రనేతలకు తెలిసినప్పటికి అభ్యర్థుల నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు చేస్తున్నారనే గుసగుసలు వినబడుతున్నాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి డివిజన్ అభ్యర్థులుగా సీటు కోసం ఆశలు పెట్టుకుని భంగపడ్డ అభ్యర్థులు చేసేది లేక భారాసా పార్టీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ కండువగా కప్పుకుని పోటీలో దిగే పరిస్థితి వచ్చింది. కొంత మంది గెలుపు తమనే వరిస్తుందని, జనంలో తమకే మద్దతు వస్తుందని ఆశలు పెట్టుకున్న నాయకులు భారాసా పార్టీ అభ్యర్థులుగా రంగంలో దిగితే తప్పకుండా గెలుస్తామని గులాభి తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇక ఈ సారి ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా దాదాపు 45 వార్డులలో బరిలో ఉండే అవకాశాలు అధికంగా ఉన్నాయి. మొత్తానికి మొదటి సారి జరుగునున్న మంచిర్యాల కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్, భారాసా, బిజెపి పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉండబోతోంది.



## వాలీబాల్ టోర్నీలో వట్టివాగు జట్టు విజయం

**ప్రజాపక్షం/తిర్యాణి :** పంగిడి మాదర గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో వట్టివాగు జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆదివారం గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నీలో వివిధ గ్రామాల నుండి జట్లు పాల్గొని హోరాహోరీగా తలపడ్డాయి. పోటీలను పంగిడి మాదర సర్పంచ్ ఆత్రం రాధా, మందగూడ సర్పంచ్ తుమ్రం గోపాల్ ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో వట్టివాగు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలవగా, మంగి జట్టు ద్వితీయ, పంగిడి మాదర జట్టు తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట్నాక గణపతి, మాజీ ఎంపీటీసీ పెందోర్ కేశవరావు, ఉపసర్పంచ్ కోర్కెట బాపూరావు, సోయం దేవు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతర దృష్ట్యా ధర్మారం రహదారి మూసివేత

**ప్రజాపక్షం/జన్నారం :** కలమడుగు నుంచి ధర్మారం వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేసినట్లు జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో జాతర నిర్వహిస్తున్న సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జాతరలో భారీగా జనసందోహం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజల భద్రత దృష్ట్యా వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. వాహనదారులు కొమురం భీమ్ చౌక్ నుంచి జన్నారం వెళ్లే ప్రత్యామ్నాయ మార్గాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. జాతర ముగిసిన తర్వాత తిరిగి రహదారిని పునరుద్ధరిస్తామని ఎస్ఐ వివరించారు.

## చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం/లక్సెట్టిపేట :** చిత్తడి నేలల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని లక్సెట్టిపేట అటవీ క్షేత్రాధికారి కె.అనిత తెలిపారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా సోమవారం వెంకట్రావుపేట చెరువు వద్ద గుడ్ షెపర్డ్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తడి నేలలు భూమికి కిడ్నీల వంటివని, ఇవి నీటిని శుద్ధి చేయడమే కాకుండా భూగర్భ జలమట్టాన్ని పెంచుతాయని, చెరువుల వద్ద నివసించే వివిధ రకాల పక్షులు, వాటి ఆవాసాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. శీతాకాలంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చే వలస పక్షుల విశేషాలను తెలిపిన అనంతరం బైనాక్యులర్లు, స్పాటింగ్ స్కోపుల ద్వారా పక్షులను విద్యార్థులకు




చూపిస్తూ వాటి జీవనశైలిని తెలియజేశారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట సర్పంచ్ రాజు, ఉప అటవీ క్షేత్రాధికారి ఎస్. సాగరిక, అటవీ బీట్ అధికారి చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు ప్రసాద్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## సర్పంచ్ ఆనందరావుకు సన్మానం

**ప్రజాపక్షం/కెరమెరి :** కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావును ఉపాధి హామీ పథకం సిబ్బంది సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ ను శాలువాతో గౌరవించారు. అనంతరం గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, కూలీలకు కల్పిస్తున్న పని దినాలపై చర్చించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అర్హులైన కూలీలందరికీ పని కల్పించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఒ మల్లయ్య, సాంకేతిక సహాయకులు ఆఖ్య నాయక్, అరవింద్, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కేరమేరి :** వలస కూలీల నివారణకు ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొడే తులసిరామ్ కోరారు. సోమవారం కేరమేరి మండలం సావర్ ఖేడ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ అర్వింద్ తో కలిసి ఆయన ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సెండ్ చంద్రు, వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వైద్యుల నివాసాలు

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో ఉన్న వైద్యుల నివాస గృహాలు ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. ఆసుపత్రిలో ఐదుగురు వైద్యులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే క్వార్టర్స్ లో ఉంటున్నారు. మిగిలిన వారంతా దూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తున్నారు. అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నివాస గృహాలను నిర్మించింది. కానీ మౌలిక సదుపాయాల కొరత, నిర్వహణ లోపం కారణంగా ఈ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుతున్నాయి. అధికారులు వీటిని పట్టించుకోకపోవడంతో గదులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.



రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ప్రసవాల సమయంలో వైద్యులు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నివాస గృహాలకు మరమ్మతులు చేయించి వైద్యులు అక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## ఆదివాసీ భవన్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/కెరమెరి :** కెరమెరి మండల కేంద్రంలోని కుమురం భీం ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఫెన్సింగ్ గార్డ్ ఏర్పాటు చేయాలని రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు కోరారు. సోమవారం వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావును కలిసి వినతిపత్రం అందజేశారు. భవన్ రక్షణ కోసం వెంటనే ఫెన్సింగ్ పనులు చేపట్టాలని నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు పెందోర్ మోతిరాం, మెట్టపిప్రి సర్పంచ్ కొద్దు, నాయకులు ఆత్రం రాము, కుర్సెంగ దందు, కుద్మేత జలీమ్ షా, ఆత్రం చందన్ షా, కుద్మేత సోము, గంగారాం, జంగు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే ఐఎన్‌టియుసి లక్ష్యం

ఐఎన్‌టియుసి ఏరియా
వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐఎన్‌టియుసి శ్రేణులు పనిచేస్తున్నాయని ఆ సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు తెలిపారు. సోమవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 02వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట యశోదకు మద్దతుగా సింగరేణి కార్మిక వాడలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కాలనీల్లో మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ దీపాలు, కాలువలు వంటి అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని స్మశాన వాటిక ఆసియాలోనే నంబర్ వన్ గా నిలిచిందని కొనియాడారు. ఐటీ పార్కు, ఆటో నగర్, ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్ వంటి ప్రాజెక్టులతో పాటు రోడ్ల వెడల్పు పనుల ద్వారా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు సిహెచ్ భీమరావు, గరిగే స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, జీవన్ జోయెల్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, భీమ్ రవి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కార్పొరేషన్, మేయర్ ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఈనెల 11న జరుగనున్న రెండవ సాధారణ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల ఎన్నికలలో భాగంగా మేయర్, చైర్మన్ ఎంపిక ప్రకియ పకడ్బంధీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లలతో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మేయర్, చైర్మన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ మున్సిపల్, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని, అభ్యంతరాలు, ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. వెంటనే గుర్తుల కేటాయింపు చేసి బ్యాలెట్ పేపర్లను ముద్రణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 12వ తేదీన రీపోలింగ్ ఉన్నట్లయితే చేపట్టాలని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మేయర్లు, చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఇందులో భాగంగా ఎంపిక చేయబడిన అధికారులకు అన్‌లైన్ ద్వారా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పకడ్బంధీగా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం మేయర్, చైర్మన్ ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జశ్వంత్, రాజేంద్రప్రసాద్, మహేష్, సబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండల కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకుమంచి చేయాలని ఈపథకం ఆడపిల్ల పెళ్లికి కొంత ఆసరా అవుతుందన్నారు.మహిళలకు చదువు అవసరమని, కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ప్రజలు అడుగుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు మమత రాజేశ్వర్, సర్పంచ్‌లు సత్యం, శ్రీనివాస్, ధర్మపతి, సుప్రియ గంగాధర్, నాయకులు సురేష్‌నాయక్, రమేష్‌నాయక్, సంజీవ్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే

## బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్య, వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉందని బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ..రూ.53,47,315 కోట్లుతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 5,34,000 కోట్లను కేటాయించాల్సి ఉండగా రూపాయలు 1,39,289 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. వైద్య రంగానికి 2.1 శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రస్తావన కనీసం లేదని,తెలంగాణ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేసిన బడ్జెట్ అని అన్నారు.ఇది అంకెల గారడిల ఉన్నదని ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.

# హైవేపై పశువులు కట్టేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని గిర్నితాండా శివారులో 765డి జాతీయ రహదారిపై పశువులను కట్టేస్తున్న రైతు కడావత్ హరిసింగ్‌తో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి మెగావత్ గౌరీ వద్దని వారించినా రైతు వినిపింపకోక పోవడంతో నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం రోడ్డుపై పశువులను కట్టేయవద్దని చెప్పినా వినని సదరు రైతు కడావత్ హరిసింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ కన్వీనర్ శ్యామ్‌రావు చేరిక

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ లెండుగురే శ్యామ్‌రావు సోమవారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగజ్ నగర్ పట్టణంలో ఎంఎల్‌సి దండే విఠల్ సమక్షంలో శ్యామ్ రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శ్యామ్‌రావుతో పాటు చింతగూడ బిఆర్ఎస్ సర్పంచ్ పోల్క లక్ష్మ క్క, ఉప సర్పంచ్ ఆత్రం ఆకాష్, కోయవాగు ఉప సర్పంచ్ మురాయి శ్రీనివాస్ తదితర నాయకులు కాంగ్రెస్ లో చేరగా ఎంఎల్‌సి విఠల్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లెండుగురే శ్యామ్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో బహుజన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అందుకే ఆ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఎంఎల్‌సి దండే విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2026 కేంద్ర బడ్జెట్‌లో కామారెడ్డికి మొండిచేయి

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** 2026 కేంద్ర బడ్జెట్‌లో కామారెడ్డి జిల్లాకు మొండిచేయి మిగిలిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 27వ బడ్జెట్ తెలంగాణ పట్ల కేంద్రం చూపుతున్న వివక్షతకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ ఆయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ సిఎంలు దాదాపుగా 47 ప్రతిపాదనలు పంపించి లక్ష కోట్ల రూపాయల ప్యాకేజీని ఆశిస్తే కేంద్రం నామమాత్రంగా తెలంగాణ గురించి బడ్జెట్‌లో నామమాత్రంగా ప్రస్తావించలేదన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఈ సారి తెలంగాణకు గాడిద గుడ్డు మాత్రమే తెచ్చారని మల్లికార్జున్ ఎద్దేవా చేశారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఎక్కడున్నారని ప రశ్నించారు.

8 మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, నిధుల పట్ల ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించాలని, లేని యెడల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ మేరకు సోమవారం చక్రతీర్థం(జాతర) పురస్కరించుకొని ఉదయం నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి అష్టముఖి కొనేరులో చక్రస్నానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన దుకాణ సముదాయాలు కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయింది. అలాగే ఏళ్ల నుంచి వస్తున్న ఆచారం ప్రకారం సాయంత్రం మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి స్థానిక గౌడ సంఘం కల్లు ముస్తేదారు చేతుల మీదుగా నగదు బహుమతులు అందచేశారు. జాతర బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీఐ విజయ్ బాబు, ఎస్సై రమ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముగియడం పట్ల ఆలయ ఇఒ వేణు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ అగ్గు కృష్ణ, మాజీ ఉప సర్పంచి విజయ్, గ్రామ పెద్దలు, ఆలయ మాజీ చైర్మన్లు విజయ్ గౌడ్, మిద్దె చిన్నయ్య, మాజీ ఎంపిపి వరదా గౌడ్, నాయకులు ఉప్పు సంతోష్, రాధా కిషన్ గౌడ్, రాజాగౌడ్, కిషోర్ రెడ్డి, లక్ష్మ ణ్, నారాయణ, కిషోర్, జమ్మం, సర్పంచి దొడ్డి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'మన ఇసుక వాహనం'పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/బోధన్ :** 'మన ఇసుక వాహనం'పై సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్, సాలూర మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ పద్ధతిని అమలులోకి తీసుక వస్తున్నారని అన్నారు. పథకం లక్ష్యాలను వివరంగా వివరించారు. సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. అక్రమ ఇసుక తరలింపును అరికట్టేందుకు ఇది ఎంతో అవసరమని సూచించారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్, ఉమ్మడి మండలాల తహసీల్దార్‌లు విఠల్, శశి భూషణ్, పట్టణ సీఐ వెంకటట్ నారాయణ, సంబంధిత జీపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు,వార్డుఅధికారులు పాల్గొన్నారు.




# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్

**ప్రజాపక్షం/బోధన్ :** మున్సిపాలిటీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, పిఒస్, ఎపి ఒస్‌లకు సూచించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, అదనపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రయినర్ లతో శిక్షణ ఇచ్చారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమీషనర్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల బి ఫామ్‌లను ఎన్నికల అధికారులకు సమర్పించిన ఎంపిఆర్

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల బి ఫామ్‌లను సోమవారం జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి బోధన్ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డిలు అభ్యర్థులకు బిజెపి పార్టీ బి ఫామ్‌లు అందచేశారు. అభ్యర్థుల బి ఫామ్‌లు అన్నింటిని ఎన్నికల రిటర్నింగ్ అధికరులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఐటి కన్వీనర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పాసులోటి గోపి, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్ పాల్గొన్నారు.




# కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గత నెల 23న గంజాయి స్మగ్లర్ల అమానుష దాడిలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ తుది శ్వాస విడిచిన ఎక్సైజ్ మహిళ కానిస్టేబుల్ గాజుల సౌమ్యకు సంతాప సూచకంగా టిఎన్‌జిఒ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్, టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్, కార్యదర్శి శేఖర్ అధ్యక్షతన సోమవారం టీఎన్‌జీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా, కోర్టు చౌరస్తా ఈదుగా నగరంలోని ప్రధాన కూడలిల వద్ద అమరు రహే గాజుల సౌమ్యజి అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించి 2 నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించామన్నారు. కార్యక్రమంలో రమన్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, నారాయణరెడ్డి, అతీక్‌అహ్మద్, సునీత, మంజుల, జాఫర్‌హుస్సేన్, మాణిక్యం, పురుషోత్తం, మారుతి, జ్ఞానేశ్వర్, సృజన్, సూర్యప్రకాష్, విశాల్, నాగేష్, శ్రీనివాస్, సుధాకర్, ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

# పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని బంజెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోన పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీఓ శివకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని, వీధుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు అనీస్ పటేల్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి భీంరావు, కారోబార్ సాయిలు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.